మహిళ శక్తి గొప్పది

ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, మార్చి 7: మహిళ శక్తి ఎంతో గొప్పదని, నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కొనియాడారు. ఎల్బీనగర్ శాతావాహననగర్ కాలనీ మహిళా సంక్షేమ సంఘం అధ్వర్యంలో గురువారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా ప్రణాళికతో ముందడుగు వేయాలన్నారు. శాతావాహననగర్ కాలనీ మహిళా మణులు మహిళా చైతన్య మేళా పేరుతో వ్యాపార ఆక్టివిటీ స్టాల్స్‌ను ఏర్పాటు చేసుకోవడం పై ఎమ్మెల్యే అభినందించారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శాతావాహననగర్ కాలనీ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు ఉమారెడ్డి, కార్యదర్శి నాగ లత తో పాటుగా పలువురు మహిళలు పాల్గొన్నారు.

శాతవాహననగర్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళ దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మహిళా ఉద్యోగుల అభ్యున్నతి కృషి

హయత్‌నగర్, మార్చి 7 : నేటి సమాజంలో మహిళల శక్తి అమూల్యమైనదని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వరప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హయత్‌నగర్ డిపో-1లో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ రీజినల్ మేనేజర్ వరప్రసాద్ హాజరై మాట్లాడుతూ టీఎస్ ఆర్టీసీ సంస్థలో దాదాపు 5వేల మంది మహిళా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మహిళా ఉద్యోగుల అభ్యున్నతి కోసం సంస్థ ఎంతగానో కృషి చేస్తుందని, సెలవుల విషయంలో, సంక్షేమం విషయంలో యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని తెలిపారు. మానవ హక్కుల సంఘం ప్రొటెక్షన్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షురాలు మాలతీ లత మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్టీసీ బస్సుల్లో కెపాసిటీకి మించి ప్రయాణికులు ఎక్కుతున్న కూడా వారి మధ్యలో నుంచి ఇబ్బంది పడుతూ విధులు నిర్వహిస్తున్న మహిళ ఉద్యోగుల కృషి వెలకట్టలేదనిదన్నారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులకు, ఆర్టీసీ బస్సుల్లో నిత్యం ప్రయాణించే ప్రయాణికులకు ఆర్ఎం శాలువాతో సన్మానం చేసి బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి కవిత దీదీ, హయత్‌నగర్ డివిజన్ సహాయ రీజినల్ మేనేజర్‌లు సుచరిత, విజయభాను, జగన్, డిపో మేనేజర్ జలగం విజయ్, సహాయ మేనేజర్ విజయకుమారి, సూపర్ వైజర్లు మైస నరేశ్, లక్ష్మణ్, వెంకటేశ్, 94 మంది మహిళ కండక్టర్లు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

సైదాబాద్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ మజ్దూర్ సెల్ ఆధ్వర్యంలో గురువారం ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని మనోహర్‌నగర్ కమ్యూనిటీ హాల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, కేంద్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేక అవకాశాలను కల్పిస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి ప్రభుత్వం ప్రత్యేక రుణాలను అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మజ్దూర్ సెల్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత, శ్వేతిక జీవనోపాధి సేవా సంస్థ ప్రతినిధులు శివకుమార్, కోఆర్డినేటర్ వినోద్‌కుమార్, హారిక, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు ప్రశాంసా పత్రాన్ని అందజేస్తున్న ఆర్టీసీ అధికారులు

మహిళా దినోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ జంగం శ్వేత తదితరులు

పారిశుధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

బడంగ్‌పేట, మార్చి 7: మీర్‌పేట మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి ఈఎస్ఐ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులను అందజేశారు. డాక్టర్ వర్ష, డాక్టర్ ఎస్ రజిత, డాక్టర్ దీప, డాక్టర్ శివ తేజ, డాక్టర్ మాధవి వైద్య పరీక్షలు నిర్వహించారు. సిబ్బంది ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆరోగ్యం పై ఎవరు నిర్లక్ష్యం చేయకూడదని వైద్యులు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట కమిషనర్ చంద్రశేఖర్, అంజన్ రెడ్డి, రమేశ్ తదితరులు ఉన్నారు.

యువకుడు అదృశ్యం


గోపాల కృష్ణ(ఫైల్)

బడంగ్‌పేట, మార్చి7: యువకుడు అదృశ్యమైన సంఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ కాశీ విశ్వనాథ్ కథనం ప్రకారం.. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం సింగరాయిపల్లి గూడెంకు చెందిన గోపాల కృష్ణ(36)డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. పెద్దనాన్న కొడుకు కుర్ర రాజుతో కలిసి డీసీఎం పండ్ల బండిలో వచ్చి కార్తికేయ హోటల్ వద్ద బండి అన్‌లోడ్ చేస్తుండగా ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయారు. ఫోన్ డీసీఎంలో పెట్టి పోయినట్లు ఫిర్యాదులో తెలిపారు. 2న తప్పి పోయిన గోపాల కృష్ణ రాకపోవడంతో బంధువుల ఇండ్లలో వెతికినా ప్రయోజనం లేక పోవడంతో బంధువులు మీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ కాశీ విశ్వనాథ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శైలేందర్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్వోసీని అందజేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

సీఎం సహాయనిధి పేదలకు వరం

ఎల్బీనగర్, మార్చి 7: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం కొత్తపేట మారుతీనగర్‌కు చెందిన సురేశ్ ఓపెన్ హార్ట్ సర్జరీ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 1.50 లక్షల ఎల్వోసీ లెటర్‌ను బాధితుడి అల్లుడు శైలేందర్‌కు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్పొరేట్ వైద్యం పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్‌తో అందుతుందన్నారు.

మూసీనదిపై వంతెన నిర్మాణంలో మార్పులు

సమావేశంలో మాట్లాడుతున్న మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

మలక్‌పేట, మార్చి 7: మూసీ నదిపై మూసారాంబాగ్ వద్ద రూ.52 కోట్లతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణంతో ఎవరూ ఆస్తులు కోల్పోకుండా ఉండేందుకు, నష్టాన్ని తగ్గించేందుకు వంతెన అలైన్‌మెంట్ మార్చాలని, ఎత్తు, వెడల్పును తగ్గించాలని ప్రాజెక్టు అధికారులకు సూచించటంతో వారు రీ డిజైన్ చేసి ప్రపోజల్ సబ్‌మిట్ చేయటం జరిగిందని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల తెలిపారు. గురువారం మూసారాంబాగ్‌లోని వెస్ట్ ప్రశాంత్‌నగర్‌లో బ్రిడ్జివద్ద విర్గో(బాధిత)సంక్షేమ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు అధికారులు మార్కింగ్ చేసిన ప్రకారం బ్రిడ్జికి ఒకవైపు(కుడివైపు) 40 మంది వారి ఆస్తులను పూర్తిగా కోల్పోవాల్సి వస్తున్నందున, బ్రిడ్జి ర్యాంప్ ఎక్కువ దూరం రాకుండా ఉండేందుకు ఎత్తును తగ్గించాలని ప్రాజెక్టు అధికారులకు సూచించామని తెలిపారు. కార్యక్రమంలో విర్గో సంక్షేమ సంఘం అధ్యక్షుడు, క్రిమినల్ కోర్టు న్యాయమూర్తి భాషా నవాజ్‌ఖాన్, ఉపాధ్యక్షుడు ఎంఎస్. నిరంజన్ సాగర్, కార్యదర్శి రాజశేఖర్, అసిస్టెంట్ కార్యదర్శి ప్రకాష్, కోశాధికారి ధనుంజయ, సలహాదారులు రవీందర్‌రెడ్డి, ప్రకాశం, అశోక్‌కుమార్, దశరథ్‌గౌడ్, పెంటయ్య, వెంకటేశ్, తయీస్ అహ్మద్, అన్సారీ, లింగం పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ

చాదర్‌ఘాట్: మహిళ సాధికారత కోసం ఎంఐఎం పార్టీ కృషి చేస్తుందని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. గురువారం ఆజంపురా డివిజన్‌లోని కట్టెలగూడ కమ్యూనిటీ హాల్‌లో టైలరింగ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 75 మంది మహిళలకు కుట్టు మిషన్లలను ఎమ్మెల్యే అహ్మద్ బలాల పంపిణీ చేశారు. ఎంఐఎం పార్టీ నేత అబ్రార్ తదితరులు ఉన్నారు.

ఒవైసీని భారీ మెజారిటీతో గెలిపిద్దాం

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

చాదర్‌ఘాట్, మార్చి 7: పార్లమెంట్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. గురువారం మలక్‌పేట నియోజకవర్గంలోని ఆజంపురా డివిజన్‌లో రషీద్ ఫంక్షన్ హాల్‌లో డివిజన్ ఎంఐఎం పార్టీ క్రియాశీల కార్యకర్తల గ్రూప్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అహ్మద్ బలాల మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు, రంజాన్ మాసం రెండు ఒకేసారి రావడంతో ఎన్నికల ప్రచారంలో ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు. షెడ్యూల్ రూపొందించి పాదయాత్రలు, సమావేశాలు ఏర్పాటుకు కసరత్తు చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నాయకులు షేక్ మొహియుద్దీన్ అబ్రార్, అలీం, మోసీన్ పీర్ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

చాదర్‌ఘాట్, మార్చి 7: ప్రజలకు కావల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. గురువారం మలక్‌పేట నియోజకవర్గంలోని ఛావనీ డివిజన్ బాగ్-ఏ-జహారా అయూబీ మసీదు రోడ్డులో స్థానిక సమస్యలను తెలుసుకునేందుకు ఎమ్మెల్యే అహ్మద్ బలాల, డివిజన్ కార్పొరేటర్ ఎం.ఏ.సలాం షాహీద్ తో కలిసి ఆ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను ఎమ్మెల్యేతో ఏకరువు పెట్టారు. ముఖ్యంగా కలుషిత జలాల సరఫరా అవుతున్నాయని వారు వాపోయారు. మురుగునీటి పైప్‌లైన్ మరమ్మత్తులు చేపట్టాలని, అవసరమైన కొత్త పైప్‌లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అహ్మద్ బలాల ఈ సందర్భంగా జలమండలి అధికారులను ఆదేశించారు. స్థానికులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, పైప్ లైన్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు.

విద్యార్థులు కష్ట పడి చదవాలి

మాట్లాడుతున్న సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శిరీష

బడంగ్‌పేట, మార్చి7: విద్యార్థులు కష్ట పడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శిరీష అన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఫౌండేషన్ వారు ఉపాధ్యాయులను సత్కరించారు. బాలికలకు పోషకాహార కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. పురుషులతో సమానంగా మహిళలు పోటీ పడి చదువుకోవాలన్నారు. ఫౌండేషన్ వారు అంకిత భావంతో పనిచేస్తున్నారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

In the Court of Hon'ble I-Junior Civil Judge, City Civil Court at Sec'bad.
IA No. 431 / 2023
In
OS No. 623 / 2018
Between
Uppala Nagi Reddy .... Petitioner / Plaintiff
And
Danawath Nageshwar Rao
..... Respondent / Defendant
To
Danawath Nageshwara Rao, S/o. Pedda Usha, Aged about 53 yrs. Occ: Driver, Hyd-2 Bus Depot. E. No. 273398, TSRTC, Dilsukhnagar, Hyderabad, T.S.
NOTICE
Please take notice that the suit O.S. No. 623/2018 on the file of this Hon'ble Court for recovery of money from you, was filed by the Petitioner / Plaintiff. The petition was allowed for steps in IA No. 431 / 2023 in O.S. No. 623 / 2018 directing you to be present on 26-03-2024 either in person or through an authorized counsel at 10:30 AM, failing which the matter will be decided exparte as per law.
(By order of the Hon'ble Court)
Sd/-Pannala Mohan Reddy, Advocate
H.No.2-103, Kuntloor, Via Hayathnagar, R.R. Dist – 501505. Ph: 9849669252

బందో బస్తు ఏర్పాటు చేయాలి

ఆర్కేపురం, మార్చి 7 : శివరాత్రి సందర్భంగా సరూర్‌నగర్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ దేవాలయం వద్ద పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేయాలని శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ దేవాలయ ఫౌండర్ ట్రస్టీలు బేర బాలకిషన్, ఆకుల అరవింద్ కుమార్ సరూర్‌నగర్ సీఐ సైదిరిరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. నేడు శివరాత్రి సందర్భంగా భక్తుల తాకిడి చాలా ఎక్కువగా ఉంటుందన్నారు.

కార్డన్ సెర్చ్

సైదాబాద్, మార్చి 7 : పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గురువారం రాత్రి సైదాబాద్ చింతల్ బస్తీలో సౌత్‌ఈస్ట్ జోన్ అదనపు డీసీపీ స్వామి ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు.

నూతన నియామకం

ఎల్బీనగర్, మార్చి 7: భారత్ జాగృతి సంస్థ రంగారెడ్డి జిల్లా విద్యార్థి విభాగం కన్వీనర్‌గా మునుకుంట్ల నవీన్ గౌడ్ మూడోసారి నియమితులయ్యారు. ఈ మేరకు భారత్ జాగృతి గౌరవాధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు నవీన్ గౌడ్‌కు విద్యార్థి విభాగం రంగారెడ్డి కన్వీనర్‌గా మరోసారి అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా నవీన్ గౌడ్ మాట్లాడుతూ జాగృతి విద్యార్థి విభాగాన్ని పటిష్టం చేస్తానన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన జాగృతి గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ఉపాధ్యక్షుడు మేడే రాజీవ్‌సాగర్, ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, జిల్లా అధ్యక్షురాలు సేనాపతి అర్చనకు కృతజ్ఞతలు తెలిపారు.

పశువులకు టీకాలు వేయించాలి

కందుకూరు. మార్చి7 : పశువులకు తప్పని సరిగా గాలికుంటు టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టరు రేవతి తెలిపారు. కందుకూరు, కొత్తగూడ, ముచ్చర్ల, దెబ్బడగూడ, గ్రామాల్లో 218 ఆవులు. 112గేదెలకు టీకాలు వేశారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది జంగయ్య, అప్సర్, మాధవి, ఆంజనేయులు పాల్గొన్నారు.

విజయ్‌కు అవార్డు అందజేత

హయత్‌నగర్, మార్చి 7 : గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్ పేరిట సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ విధించిన దసరా, క్రిస్‌మస్, సంక్రాంతి శుభ కార్యక్రమాల పేరిట వంద రోజుల చాలెంజ్‌లో ఉత్తమ రీజియన్‌గా హైదరాబాద్ రీజియన్ మొదటి స్థానం, హయత్‌నగర్ డిపో-1కు మొదటి స్థానం దక్కినందుకు గాను డిపో మేనేజర్ విజయ్ అవార్డు అందుకున్నారు.

మద్దతు తెలుపాలి

సైదాబాద్, మార్చి 7 : హైదరాబాద్ ఎంపీ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి మాధవీ లత గురువారం సైదాబాద్‌లో బీజేపీ నాయకులను కలిశారు. పూసలబస్తీలోని నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాశ్ చందర్జీ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్ రెడ్డి, సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్తకాపు రవీందర్ రెడ్డి నివాసాలకు ఆమె వెళ్లి వారితో భేటీ అయ్యారు. తనకు సంపూర్ణ మద్దతు అందించాలని కోరారు.

శివగంగా ఆలయంలో గజారోహణ పూజలు

గజారోహణ పూజలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు

బడంగ్‌పేట, మార్చి 7: మహేశ్వరంలో మహాశివ రాత్రి సందర్భంగా రాజరాజేశ్వరి శివగంగా దేవాలయంలో మొదటి రోజు గణపతి పూజ, పుణ్యాహవచనం, ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ కమిటీ చైర్మన్ కుమార్ ఆధ్వర్యంలో సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం రాజేశ్వరి అమ్మవారి కుంకుమార్చన, సహస్ర నామార్చన, ఇల్వార్చన, మంత్ర పుష్పం, మంగళ హారతి, తీర్థ ప్రసాదములు నిర్వహించనున్నారు. శివరాత్రి మహోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందో బస్తు ఏర్పాటు చేస్తున్నారు. రాచకొండ సీపీ తరున్ జోషి, డీసీపీ సునీతా రెడ్డి, ఏసీపీ లక్ష్మి కాంత్ రెడ్డి తదితరులు పర్యవేక్షించారు. దేవాలయ కమిటీ సభ్యులు రాజేశ్, జగన్, రాకేశ్, సాయిలు, కన్నయ్య, శ్రీశైలం, ఇన్‌చార్జి ఎంపీపీ సునీతా అంధ్యానాయక్ ఉన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

కార్మికుల సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న చైర్మన్ మురళీధర్‌రెడ్డి

హయత్‌నగర్, మార్చి 7 : మహిళా దినోత్సవం సందర్భంగా హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి కాలనీలోని శ్రీగాబ్రియేల్ గ్రామర్ స్కూల్‌లో మహిళా పారిశుధ్య కార్మికులను పాఠశాల చైర్మన్ సింగిరెడ్డి మురళీధర్‌రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గురువారం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ సింగిరెడ్డి మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మహిళల శక్తి అమోఘమని కొనియాడారు. డైరెక్టర్ సింగిరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి...

వనస్థలిపురం, మార్చి 7 : మహిళలు సమాజంలోని అన్ని రంగాల్లో రాణించాలనిరేస్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ హరిని గిరిధర్ అన్నారు. హస్తినాపురంలోని కళాశాల ప్రాంగణంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు.

హ్యాండ్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్

సైదాబాద్, మార్చి 7 : తెలంగాణ స్టేట్ లెవల్ అండర్-19 టోర్నమెంట్‌లో పాల్గొందుకు కంచన్‌బాగ్ బీపీడీఏవీ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్ మాట్లాడుతూ ఈ నెల 8,9,10వ తేదీల్లో వరంగల్ జిల్లా పైడిపల్లి గ్రామంలో జరిగే రాష్ట్రసాయి హ్యాండ్ బాల్ పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారన్నారు. పాఠశాల చైర్మన్ గౌరీశంకర్, డీఏవీ పాఠశాల ఏఆర్ఓ ఆనందవల్లి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు తగరం మల్లేశ్, ఎల్ఎంసీ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

ఎస్ఐని సస్పెండ్ చేయాలి

ఆర్కేపురం, మార్చి 7 : గిరిజనులపై దాడి చేసిన ఎస్ఐ భరద్వాజ్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని గిరిజన సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గోపీనాయక్ డిమాండ్ చేశారు. గురువారం ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ గిరిజన సంఘం బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గోపీనాయక్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం బొమ్మరాసిపేట మండలం మడుమముల తండా వాసులు ఫిబ్రవరి నెల 15న సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల్లో డీజే బాక్సులు వినియోగించారని ఎస్ఐ భరత్‌ద్వాజ్‌రెడ్డి కుల అహంకారంతో విపరీతంగా కొట్టడం ఎంతవరకు సమజసమని ఆయన ప్రశ్నించారు. ప్రేమ్ నాయక్, కృష్ణనాయక్, సక్యనాయక్, శంకర్‌నాయక్, నర్సింహనాయక్, శివలక్ష్మణ్, రజనీకాంత్, శివ తదితరులు ఉన్నారు.

అకడమిక్ ప్రచార బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న న్యాయవాది ఉమారాణి,

సమాజంలో మహిళల పాత్ర కీలకం

బడంగ్‌పేట, మార్చి7: సమాజ మార్పులో మహిళల పాత్ర కీలకమని హైకోర్టు న్యాయ వాది ఉమారాణి అన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అకడమిక్ ప్రచార బ్యానర్‌ను ఆవిష్కరించారు. కశాశాల వైస్ ప్రిన్సిపాల్ అనిల్ కుమార్, లెక్చరర్స్ డాక్టర్ కరిముల్లా, డాక్టర్ కిరణ్మయి , రాంగోపాల్ రెడ్డి, కృష్ణవేణి, తనూజ, రాజేశ్వరి, సుస్మిత, సురేశ్ పాల్గొన్నారు.